క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ఆర్‌జికే అంబేద్కర్ సెంటర్లో మహనీయులకు జ్ఞాన మాలలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 78 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 16 మార్చి 2026


## బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

● కొన్ని సభ్యదేశాలు భాగస్వాములుగా ఉండడమే కారణం : విదేశాంగ శాఖ




**న్యూఢిల్లీ ,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఇరాన్ యుద్ధంపై బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించలేక పోయింది. సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమైంది. కొన్ని సభ్యదేశాలు మిగతా2లో...

## టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**హైదరాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఇవాళ గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా పాల్గొన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాలు మిగతా2లో...

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

● అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం : ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హాఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ మిగతా2లో...




# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

- ఆరుగురికి పాజిటివ్.. డ్రగ్స్ పార్టీ జరుగుతుండడంతో పకడ్బందిగా ఈగల్ టీం సోదాలు కాల్పులు, మాదక ద్రవ్యాల సరఫరాపై దర్యాప్తు జరుగుతోంది ఈగిల్ అధికారులు ఎంపి మహేష్‌పై సిఎం చంద్రబాబు ఆగ్రహం

# మోగిన ఎన్నికల నగారా

- నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు
- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక



**న్యూఢిల్లీ ,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో మిగతా2లో...

## అన్నమయ్య జిల్లాలో దారుణం



**అన్నమయ్య జిల్లా/పుంగనూరు,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్నటి వరకు ఆ ఇంట్లో నవ్వులు వినిపించాయి.. పిల్లల ఆటలు కనిపించాయి. కానీ, ఆదివారం ఉదయం ఆ తలుపులు తెరుచుకున్నప్పుడు కనిపించిన దృశ్యం మాత్రం గ్రామాన్ని కన్నీళ్లలో ముంచెత్తింది. ఒక చిన్న మిగతా2లో...

## ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !




**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ శ్రేణులు కాంగ్రెస్ సర్కార్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దిగొచ్చిన రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మిగతా2లో...



## నేటి నుంచి అసెంబ్లీ

● ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ ● 20న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. మిగతా2లో...

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

- మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






## మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

పూర్తి డీపీఆర్‌ను విడుదల చేయని ప్రభుత్వం

జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం తెలంగాణలో చిన్న మోదీలా ఉందని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన పేరుతో దాని పరివాహక ప్రాంతాల్లోని భూములను ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని కవిత ఆరోపించారు. ఇప్పటి వరకు మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డీపీఆర్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని, పూర్తి వివరాలు ఇవ్వకపోవడం వెనుక మోసం ఉందని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు మిగతా2లో...

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అఫ్సన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు.మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యు న్యూస్):** మొయినాబాద్ ఫాం హౌస్‌లోని డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం ఈగిల్ అధికారులు బృందం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫాం హౌస్‌లో మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలతో పాటు పెద్ద మొత్తంలో మద్యంతో పార్టీని జరుపుకుంటున్నట్లు అధికారులకు సమాచారం అందండంతో పోలీసు బృందం ఫామ్‌హౌస్ ఆవరణను చుట్టుముట్టామని, ఒక మహిళతో సహా 11 మంది వ్యక్తులు మద్యం, మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలను సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. పోలీసులు లోపలికి వెళుతున్న క్రమంలో తుపాకీ కాల్పులు జరిగాయన, పోలీస్‌లు కాల్పులు ఆపాలని హెచ్చరించడంతో కాల్పులు ఆగిపోయాయని తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఒక వ్యక్తి చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉండటం కనిపించిందని, వెంటనే ఆయుధంతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, మరొక వ్యక్తి చేతిలో ఖాళీ కాట్రిడ్జ్ కేసులు పట్టుకుని ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో తుపాకి పట్టుకున్న వ్యక్తి నమిత్ శర్మ, ఖాళీ కాట్రిడ్జ్ కేసులు పట్టుకున్న సిల్వేరి శరత్ కుమార్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. వారి నుండి పాయింట్ 32 క్యాలిబర్ రివాల్వర్ (జర్మనీలో తయారు చేయబడింది) తో పాటు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం తుపాకీ కాల్పుల అవశేషాల నమూనాలను కూడా సేకరించినట్లు చెప్పారు. సోదాల సమయంలో, నిందితుడు సిల్వరి శరత్ కుమార్ నుండి 0.26 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మాదకద్రవ్యాన్ని కౌశిక్ రవి ద్వారా సేకరించినట్లు అతను అంగీకరించినట్లు చెప్పారు. నిందితుల్లో 11 మంది వ్యక్తులకు మాదకద్రవ్యాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఫామ్‌హౌస్ నుంచి భారీ మొత్తంలో మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు. **ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు. **ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్‌కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది. **కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్** గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం) గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# కేరళ ఎన్నికలకు సీపీఐ(ఎం) సిద్ధం

## 56మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు



**తిరువనంతపురం మార్చి 15 (పిసిడబ్ల్యు న్యూస్):** కేరళలో అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్)కు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తొలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. తాను పోటీ చేస్తున్న 81 స్థానాల్లో (ఆరుగురు స్వతంత్రులు సహా), సీపీఐ(ఎం) 56 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను నిలబెట్టింది. ఈ నిర్ణయం వారిపై పార్టీ విశ్వాసాన్ని, తన శాసనసభ్యులపై ప్రజల్లో అభిమానం ఉందనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. 2021లో 10 మంది మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించగా, ఈ ఎన్నికల్లో 12 మందికి అవకాశం కల్పించింది. **ధర్మదం నుంచే విజయన్ పోటీ** ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూర్ జిల్లాలోని ధర్మదం స్థానం నుంచి పోటీ చేస్తారు. సీఎంతో పాటు, ఎల్‌డిఎఫ్‌కు చెందిన తొమ్మిది మంది మంత్రులు బరిలో దిగారు. జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు సీనియర్ నాయకులు, కొందరు కొత్త వారు ఉన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, ఇతర సీనియర్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎర్నాకులం, పాలక్కడ్ సహా ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను తరువాత ప్రకటిస్తారు. **బరిలో సీనియర్ నాయకులు, సిట్టింగ్ మంత్రులు** సిహెచ్ కున్హంబు, కెకె శైలజ, సి రవీంద్రనాథ్ వంటి సీనియర్ నాయకులు బరిలో ఉన్నారు. వి శివన్‌కుట్టి, వీణా జార్జ్, టిఎన్ వాసవన్ వంటి పలువురు సిట్టింగ్ మంత్రులు పోటీ చేస్తున్నారు. గతసారి మట్టన్నూర్ నుంచి రికార్డు స్థాయిలో 65,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన కెకె శైలజ ఇప్పుడు పెరవూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. మాజీ మంత్రి ఎంఎం మణి, స్పీకర్ ఏఎన్ షంసీర్ జాబితాలో లేరు. కెకె జయచంద్రన్ మణి స్థానం నుంచి పోటీ చేస్తుండగా, షంసీర్ స్థానంలో తలస్సేరిలో కారారు రాజన్ పోటీ చేస్తున్నారు. తాలిపరంబా స్థానంలో మహిళా అసోసియేషన్ నాయకురాలు పి కె శ్యామల తన భర్త, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ స్థానంలో పోటీ చేస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న కొల్లం ఎమ్మెల్యే, నటుడు ఎం ముకేశ్ స్థానంలో ఎస్ జయమోహన్ బరిలో దిగుతున్నారు. **త్రిముఖ పోటీ స్థానాల్లో సిట్టింగ్‌లు** ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ మధ్య త్రిముఖ పోటీ జరగనున్న నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) తన సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దింపింది. వట్టియూర్కావులో సీపీఐ(ఎం) అభ్యర్థిగా వికె ప్రశాంత్, నేమోమ్ నుంచి వి శివన్‌కుట్టి పోటీ చేస్తారు. మట్టన్నూర్‌లో, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ బరిలోకి దిగనున్నారు. సీపీఐ(ఎం) మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థులు, సీనియర్ నాయకులు ఈ జాబితాలో ఉన్నారు. కెటి జలీల్, ప్రస్తుత క్రీడలు, వక్ఫ్ మంత్రి వి అబ్దుల్ రహిమాన్, కొల్లంలో సుజిత్ విజయన్ తదితరులు పోటీ చేస్తున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలోని 140 సీట్లలో 99 స్థానాలను ఎల్‌డీఎఫ్ గెలుచుకుని తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దానికంటే ఎనిమిది సీట్లు ఎక్కువగా గెలుచుకోవడమే కాకుండా, దాని ఓట్ల వాటాను 43.5 శాతం నుంచి 45.43 శాతానికి పెంచుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) 41 సీట్లు గెలుచుకుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.

# వచ్చే ఐదురోజులు మోస్తరు వర్షాలు..

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యు న్యూస్):** ఉత్తరప్రదేశ్ నుంచి దక్షిణ ఒడిశా వరకు కొనసాగిన ద్రోణి బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ప్రకటనలో తెలిపిం ది. దీంతో రాష్ట్రంలో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావశం ఉన్నదని వెల్లడించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు తెలిపింది. సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదా ద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, రా జన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసినట్టు పేర్కొన్నది.



# బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధంలో భాగస్వాములైనందునే బ్రిక్స్ ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోయిందని విదేశాంగశాఖ తెలిపింది. అయినప్పటికీ సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతామని చెప్పింది. 'కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిలో భాగస్వాములుగా ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఘర్షణపై అవి ఒక ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోతున్నాయి.బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న దేశంగా షెర్పా ఛానల్ ద్వారా సభ్య దేశాలతో భారత్ చర్చలు జరుపుతోంది' అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం విలేకరులకు తెలియజేశారు. యుద్ధంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు బ్రిక్స్‌లో అదనపు సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ నెల 12న బ్రిక్స్ షెర్పా సమావేశం వర్చువల్‌గా జరిగినప్పటికీ వేర్వేరు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్న కారణంగా సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ప్రస్తుత ఘర్షణపై సంయుక్త ప్రకటనను విడుదల చేయలేకపోయింది.

# టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

# అన్నమయ్య జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

అజాగ్రత్త పచ్చని కుటుంబాన్ని క్షణాల్లో మృత్యువు ఒడిలోకి నెట్టేసింది. అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. త్యాగరాజు వీధికి చెందిన మురళి తన ద్విచక్ర వాహనానికి ఇటీవల ఇంజిన్ బోర్ చేయించాడు. బండి సెట్ కావాలంటే రాత్రంతా స్టార్ట్లో ఉంచాలని మెకానిక్ చెప్పడంతో ఇంట్లోనే స్టార్ట్ చేసి ఉంచాడు. కుటుంబ సభ్యులతో కలిసి తలుపులు మూసుకుని నిద్రపోయాడు. ఆ చిన్న నిర్ణయం ఆ కుటుంబానికి తిరిగిరాని దుఃఖాన్ని మిగిల్చింది. రాత్రంతా బండి నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ విషవాయువు వారి ప్రాణాలను బలితీసుకుంది.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు. **నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి** అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహ చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం



**హైదరాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యు న్యూస్):** డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం. అలాంటి వారిని రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తానని ఆయన హెచ్చరించారు.

# ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో చర్చించినట్టు సమాచారం.తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ క్రమంలో మొత్తం మూడు విడతల్లో కలిపి రైతుల ఖాతాల్లోకి చేరనున్న సుమారు రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమకానున్నాయి.

# మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని, అయితే మూసీ కారణంగా ఇళ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న వారిని మాత్రం ఎందుకు పిలవలేదని ఆమె ప్రశ్నించారు. 2017లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును తిరస్కరించిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అనుమతులు ఇచ్చిందని అన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

## దాతృత్వం చాటుకున్న బిఆర్ఎస్ యువనేత దేవరపల్లి పట్టాభిరామ్

## క్రీడాకారులకు రూ.25 వేల క్రికెట్ సామగ్రి అందజేసిన రామకృష్ణ

**కల్లూరు, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, డీపీఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు సుమారు రూ.25 వేల వ్యయంతో క్రికెట్ సామగ్రిని అందజేశారు. ఈ సామగ్రిని న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత, కల్లూరు మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ యువనేత పెడకంటి రామకృష్ణ చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు. ఆదివారం ఉదయం కల్లూరు మినీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు. క్రికెట్ ఆడుతున్న యువతకు అవసరమైన బ్యాట్లు, బాల్స్, వికెట్లు తదితర సామగ్రితో పాటు ఒక గ్రీన్



మ్యాట్‌ను కూడా అందజేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన దేవరపల్లి పట్టాభిరామ్, యువత క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించిన ట్లు తెలిపారు. కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. దేవరపల్లి పట్టాభిరామ్ వంటి యువ నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని రామక్రిష్ణ కొనియాడారు. క్రీడాకారులు మాట్లాడుతూ, తమకు అవసరమైన క్రికెట్ సామగ్రిని అందించడం పట్ల దేవరపల్లి పట్టాభిరామ్ మరియు పెడకంటి రామకృష్ణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయం తమలో మరింత ఉత్సాహాన్ని కలిగిం చిందని, భవిష్యత్తులో మంచి ప్రదర్శన ఇవ్వడానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువ నాయకులు కొటికలపూడి కళ్యాణ్ కిషోర్, సాయి, రాహిల్, అఖిల్, అప్పు, ఆనంద్, హరీష్, కొండపల్లి సాయి మాధవ్, శంకర్, మజ్జూ, మహేష్ తదితర వివిధ మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి దోహదపడతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విజయేందర్ రెడ్డి

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**డివిజన్లోనే నెంబర్ వన్ కాలనీగా అభివృద్ధి చేస్తా**

**ఉప్పల్ మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతపూర్ బగయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. కాలనీ ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తైంది. వెంకట సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఈ ఎన్నికల్లో కాలనీకి చెందిన యువ నాయకుడు విజయేందర్ రెడ్డి (చింటూ) తన నామినేషన్ దాఖలు చేశారు. ఇతర అభ్యర్థులు ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో విజయేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. నామినేషన్ ప్రక్రియ బీరప్ప దేవాలయం లో కాలనీ ప్రజల సమక్షంలో జరిగింది. కాలనీవాసులు విజయేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం పనిచేయాలని



కోరారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, రహదారుల సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని విజయేందర్ రెడ్డి తెలిపారు. కాలనీ ప్రజల సహకారంతో వెంకట సాయి నగర్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎటువంటి పోటీ లేకుండా ఎన్నికలు ముగియడం



కాలనీ ఐక్యతకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, యువకులు విజయేందర్ రెడ్డిని ఘనంగా అభినందించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియడం కాలనీలో ఐక్యతను మరింత బలపరిచిందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, ఎన్నికల కమిటీ సభ్యులు రవి, సంజీవ, రవి శర్మ, శంకర్, శ్రీనివాస్ గౌడ్ స్వామి, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# ఆర్‌జికే అంబేద్కర్ సెంటర్లో మహనీయులకు జ్ఞాన మాలలు

## దేశానికి రాజకీయం నేర్పిన అంబేద్కర్ ముఖ్య అతిధి : కొడాలి చంటి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చి 15,(పిడబ్ల్యూ న్యూస్)** : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ దమ్మాయి గూడ డివిజన్ లోని అర్జీకే అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ గొల్లూరి రాజు అధ్యక్షతన జరిగే మహానుభావులకు ప్రతి ఆదివారం జరిగే పూల మాల కార్యక్రమనికి కొడాలి చంటి కరస్పాండెంట్ సెంటెన్స్ హై స్కూల్ కుకునూరుపల్లి ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల కు 7వ వారం జ్ఞానమాలలు సమర్పించారు అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదు భారత దేశానికి రాకీయం నేర్పిన వ్యక్తి దళిత జాతి ఈ రోజు ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ ఐతున్నారు అంటే కేవలం అంబేద్కర్ అయన పడ్డ బాధలు అవమానాలు అన్ని ఇన్ని కాదు ఐన దేశం కోసం పెన్ను ను వదిలి పెట్టలేదు కనుకనే భారత రాజ్యాంగం రాయగలిగారు



జ్ఞానానికి, సామాజిక విప్లవానికి నిలువెత్తు నిదర్శనం. రాజ్యాంగ శిల్పిగా, నిమ్నవర్గాల ఆశాజ్యోతిగా, గొప్ప మేధావిగా ఆయన అందించిన సేవలు, విజ్ఞానం దేశానికి అమూల్యమైన జ్ఞానమాల వంటివి. చదువు, పోరాటం, వ్యవస్థీకృతం అనే సూత్రాలతో అణగారిన వర్గాలకు హక్కులను, కార్మికుల హక్కుల కోసం పోరాడిన అగ్రగణ్యుడు అని చెప్పుతూ బెంగుళూరు ప్రసాద్ గురించి చెప్పుతూ పొగిడారు అనంతరం ముఖ్య అతిధి కి సంఘం తరుపున శాలువా తో సన్మానం చేసి పిలువగానే సమయం ఇచ్చి కార్యక్రమనికి వచ్చినందుకు వారితో పాటు బెంగుళూరు ప్రసాద్ లకు ధన్యవాదములు తెలిపారు



ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్,అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు మంగళ పూరి వెంకటేష్,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్ ముదిరాజ్,మాల సంఘం పెద్దలు,సలహాదారులు టి.అబ్బులు, కోశాధికారి గాలి సురేష్,సహాయ కార్యదర్శి నరేష్, సంయుక్త కార్యదర్శి నామాడి రాజు, మేస్త్రి శ్రీను, కన్నయ్య, వెంకట్, దాస్,అజయ్ఆర్ జి కె డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,డబుల్ బెడ్ రూమ్, ఆర్ జి కె కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 21న మా భగవతి విశాల్ జాగరణ్: మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్

**హైదరాబాద్, మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో 2026, మార్చ్ 21 న "మా భగవతి విశాల్ జాగరణ్" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్, హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, , సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, లు ప్రకటించారు. హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో ఆదివారం "మా భగవతి విశాల్ జాగరణ్" ఏర్పాట్లలో భాగంగా వారు భూమి పూజ నిర్వహించి అనంతరం




జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చ్ 21 న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం "మా భగవతి విశాల్ జాగరణ్" ప్రారంభమౌతుందని, జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారి దహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు మరియు భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు. సుమారు 20,000 మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలు మరియు విందు, 'ప్రసాదం' జాగరణకు హాజరయ్యే భక్తులకు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తదితరులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపారు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ తమ కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో కలిసి వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులు అయి వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

# మేడిశెట్టి అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్ సంస్థ ప్రారంభించిన ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి





**ములుగు జిల్లా,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు మేడిశెట్టి అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్ ,ములుగు మున్సిపల్ చైర్మన్ చింత నిప్పులా చంద్రకళ బిక్షపతి గారు మేడిశెట్టి అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్ సంస్థ స్థాపించిన వ్యాపారంలో రాణించి ఉన్నతంగా ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు , సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గోనెల విజయలక్ష్మికి ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు





**భద్రాద్రి కొత్తగూడెం, ప్రతినిధి మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ స్వర్గీయ గోనెల విజయలక్ష్మికి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడులో ఆదివారం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో నాయకులు హాజరై ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, కాపు సీతామహాలక్ష్మి, మున్నూరుకాపు సంఘం యువ నేత ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్వర్గీయ విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆమె చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. అనంతరం నాయకులు దివంగత నాయకురాలు విజయలక్ష్మి కుమార్తె ఆకుల కరుణ, అల్లుడు రవి మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సతీష్



**చిట్యాల మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ శ్రీ పోచంపల్లి సతీష్ సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నందున, పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై కచ్చితమైన నిఘా ఉంచాలని ఆయన కోరారు. అదేవిధంగా, మైనర్ పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పిల్లల భద్రతను నిరంతరం పర్యవేక్షించడం, వారికి సరైన మార్గనిర్దేశం చేయడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని ఎస్ఐ గుర్తు చేశారు. విద్యార్థులు, వారి ఆరోగ్యం, భద్రతకు సంబంధించి తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ సతీష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**ఉప్పల్ మార్చి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామంతపూర్ లో పూనం భవన లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మంది మహిళలకు వివిధ ఆటల పోటీలో నిర్వహించారు. బెలూన్ గేమ్, మ్యూజికల్ చైర్, తంబోలా, డాన్స్ ప్రోగ్రాం లక్కీ డీప్ , స్ట్రాస్ గేమ్స్ నిర్వహించారు. గెలుపొందిన వారికి ముఖ్య అతిథులుగా వచ్చిన హై కోర్ట్ అడ్వకేట్ విజయలక్ష్మి , ఐద్వా నాయకురాలు నన్నపనేని సృజన, శ్రీనిధి మహిళా ఫౌండేషన్ పుష్పలత, సంతోషిమాత బోటిక్ రమాదేవి, డాక్టర్ దివ్య పరమేశ్వరి డెంటల్ హాస్పిటల్, ఫ్యాషన్ వింగ్స్ ఎంటర్ప్రైజెస్ సతీష్ క్యాటర్స్ మలబార్ గోల్డ్, వన్ స్టెప్ స్టీల్ ప్యాలెస్ ఉప్పల్, ఎక్సెంట్ జాబ్ ,ప్రజావాణి ప్రతినిధులతో కలసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనిధి మహిళా ఫౌండేషన్ చైర్మన్ పుష్పలత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రాజకీయంగా ఆర్థికంగా మహిళలు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

**దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు కీలకపాత్ర పోషిస్తాయి**

**ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయాలి**

**2027 జనాభా' లెక్కలలో భాగంగా 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్ ' శిక్షణ తరగతులను ప్రారంభించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ అభివృద్ధిలో, ప్రత్యేక ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ పథకాలను రూపొందించడంలో జనాభా లెక్కలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, 2027 జనాభా లెక్కలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఆదివారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో '2027 జనాభా' లెక్కలలో భాగంగా 2026 మే 11వ తేదీ నుండి 2026 జూన్ 9వ తేదీ వరకు జరిగే 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్ ' నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి తోడ్పడతాయన్నారు. జనాభా గణన ప్రాథమిక వనరు అని, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ ప్రక్రియలో ఇంటి నిర్మాణం, నివాస పరిస్థితులు, కుటుంబ వివరాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, నగరంలోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.మొట్టమొదటిసారిగా జనాభా లెక్కల సేకరణ డిజిటల్ పద్ధతిలో జరిగే అవకాశం ఉన్నందున, శిక్షణలో అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, గ్రామాలలో సమాచార సేకరణను పారదర్శకంగా నిర్వహించాలని ఈ ప్రక్రియ ను సి ఎం ఎం ఎస్ పోర్టల్ పర్యవేక్షిస్తుందని సూచించారు.2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఫేజ్-1 లో జరిగే హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావివ్వకూడదని, ఇళ్ల లెక్కింపు మ్యాపింగ్ చేస్తూ ప్రతి ఇంటికి నెంబర్ కేటాయించాలని, ఇళ్ల గుర్తింపులో స్పష్టత ఉండాలని పేర్కొన్నారు.ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, వాటి ఆధారంగా అభివృద్ధి పథకాలు రూపొందించబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.సమాచార సేకరణలో భాగంగా హెచ్ ఎల్ వో మొబైల్ అప్లికేషన్ పై అధికారులకు సూపర్వైజర్లకు ఎన్యుమరేటర్లకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నెట్వర్క్ లేని ప్రాంతాలలో ప్రత్యేక టెక్నికల్ బృందాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్డీవో వెంకటేష్, హైదరాబాద్ జన గణన శాఖ గణన అధికారులు హోబాలాల్, సరళ, డిఇఓ సిద్ధార్థ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోతే రోహిత్ జన్మదిన వేడుకలు



**అంబర్ పేట్ మార్చి15 (పి సి డబ్ల్యూ న్యూస్):** ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మోతే రోహిత్ జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ , శ్రీమంత్ గిరి, శ్రీకాంత్ , కిరణ్, కళ్యాణ్ తదితరులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేయాలని కోరారు.

## తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ...



**కరీంనగర్,మార్చి15(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్ప లచ్చన్న మాట్లాడారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖు లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం





**కల్లూరు, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు సహాయం అందించేందుకు కల్లూరు మండలం పోచారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో దాతల నుండి రక్తాన్ని సేకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్టా ధనమ్మ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు వారి శరీర పరిస్థితిని బట్టి నెలలో కనీసం రెండు సార్లు రక్తం ఎక్కించాల్సి ఉంటుందని తెలిపారు. అటువంటి పిల్లల జీవితాల్లో ఆశాకిరణం నింపేందుకు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. మనం చేసే చిన్న సహాయం ఒక చిన్నారి జీవితాన్ని కాపాడగలదని ఆమె పేర్కొన్నారు.రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ కొందరు అపోహల వల్ల వెనుకడుగు వేస్తుంటారని, కానీ ఆరోగ్యవంతులైన వారు ఒకసారి రక్తదానం చేసిన తర్వాత మూడు నెలల విరామం అనంతరం మళ్లీ నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కట్ట అజయ్ కుమార్, సంకల్ప సేవా సంస్థ నిర్వాహకులు రవిచంద్ర, తాళ్లూరి శ్రీను, రాఘవరావు, భద్రం, రమేష్, ప్రసాదరావు, జనార్ధన్, వేల్పుల జానీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేసిన బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు...

**● పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**



**కరీంనగర్ జిల్లా,మార్చి15(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం భారీ ఎత్తున తరలివచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేసిన కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పార్లమెంట్ కన్వీనర్, కరీంనగర్ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కి అప్పగిస్తే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటాననీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రకటించారు.ఈ మేరకు శనివారం రోజున అంజన్న ఆశీర్వాద యాత్రను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేసిన బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల లతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా మండల నాయకులకు, కార్యకర్తలకు, వివిధ మోర్చా బాధ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## 54 డివిజన్లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు....





**కరీంనగర్ కార్పొరేషన్,మార్చి15(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ54 డివిజన్లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల కార్యక్రమం డివిజన్ ప్రముఖులుసుంచు శ్రీనివాస్ (డిష్) . సుంచు అనిల్ , జెల్లీ కోటేష్ సుంచు అరవింద్ ,సుంచు మల్లయ్యసుంచు విద్యాసాగర్ ,వడ్లూరు శ్రీనివాస్. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి -వెంకటరమణ., కార్పొరేటర్ కల్లేపల్లి శారద. బాలరాజ్ లతోపాటు డివిజన్ ప్రజలు,మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకం :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్లంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సత్కరిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు.సమాజ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కష్టపడుతున్న నిజమైన సేవకులని కొనియాడారు.ప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజం వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో వివిధ దశలలో నిర్మాణాలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ స్లాబ్ లెవెల్ పూర్తిచేసుకుని చివరి దశ పనులు ప్లాస్టిక్, విద్యుత్ కనెక్షన్, పెయింటింగ్, ఫ్లోరింగ్ , ప్లంబింగ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిల్లులు వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని ఉగాది పండుగ వరకు గృహప్రవేశానికి సిద్ధం కావాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఎత్తు బరువు నిరంతరం పర్యవేక్షించాలని , పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందించే పాల ప్యాకెట్లను దిగుమతి చేసుకునే సమయంలో వాటిపై ఉండే ముద్రణ తేదీలను తప్పనిసరిగా గమనించాలని గడువు దాటిన వస్తువులను ఎట్టి పరిస్థితులలో దిగుమతి చేసుకోకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీవో హన్మంతరావు,సిడిపిఓ శిరీష,గ్రామ సర్పంచ్ శ్యామ్ రావు,కార్యదర్శి పోలురాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుడి మృతిపై కాంగ్రెస్ నాయకుల సంతాపం





**కల్లూరు, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండలం రఘునాథ బంజర్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బండి నరసింహారావు (45) ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడిపోవడంతో మృతిచెందిన ఘటనపై ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, స్థానిక నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారంమృతుడి నివాసానికి చేరుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటన పట్ల తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ బంజర్ గ్రామ సర్పంచ్ కుక్క సుధారాణి రాణా గౌడ్, కల్లూరు మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు గౌడ్, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు కుసునూరు బాల నాగేశ్వరరావు, గుండ్ల రవీంద్ర గౌడ్, ముత్యాల శ్రీను గౌడ్, బొల్లం ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుమారుడు బండి గోవర్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిత తెలిపారు.



## ముచ్చారం ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కల్లూరు, మార్చి15(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల పరిధిలో ముచ్చారం ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్న చెట్ల తొలగింపు (ట్రీ కట్టింగ్) కార్యక్రమం చేపట్టనున్నట్లు కల్లూరు విద్యుత్ శాఖ ఏఈ మహేంద్ర బాబు తెలిపారు.ఈ పనుల నిర్వహణ నేపథ్యంలో ఉదయం 07:00 గంటల నుంచి మధ్యాహ్నం 11:00 గంటల వరకు కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన వెల్లడించారు.ఈ విద్యుత్ అంతరాయం గనియా తండా, చనియా తండా, హనుమా తండా, కిష్టయ్య బజార్, పుల్లయ్య బజార్, ఈస్ట్ లోకారం, వెస్ట్ లోకారం గ్రామాలకు వర్తిస్తుందని తెలిపారు.కాబట్టి ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ మహేంద్ర బాబు కోరారు

# దేవుని పేరుతో రాజకీయం చేసినందుకే ఆగ్రహించిన కొండగట్టు అంజన్న..

**బిజెపి శ్రేణులపై తేనె తీగల దాడి వెనుక ఉన్న మర్మం అదే..**

**అయోధ్య రాముని పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసిన మోడీని అక్కడి ప్రజలు ఓడించారు**

**బీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రానికి డ్రగ్స్‌ను పరిచయం చేసింది**

**సొంత చెల్లెలిని కేటీఆరే లిక్కర్ కేసులో ఇరికించారు: పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం ఘాటు విమర్శలు**

**కరీంనగర్ టౌన్ మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజల బాగోగులను గాలికొదిలేసి, కేవలం దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ నేతలు దేవుడి పేరుతో పబ్బం గడుపుతున్నారు, దేశ ప్రధాని నుంచి కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ వరకు రాముడు, హనుమంతుడు తప్ప మరో విషయం మాట్లాడటం లేదని విమర్శించారు.బీజేపీ నాయకులు తమ జీవితకాలమంతా దేవుడి పేరు చెప్పుకుంటూ గడుపుతున్నారు తప్ప, ప్రజల బాగోగులను గాలికొదిలేశారని మండిపడ్డారు.నిన్న కొండగట్టు యాత్రకు వెళ్లిన బండి సంజయ్‌ను అంజన్న స్వామే అడ్డుకున్నారని, ఇక్కడ కూడా రాజకీయ లబ్ధి కోసమే యాత్ర చేశారు తప్ప కొండగట్టు అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసము కాదని ఎద్దేవా చేశారు.బండి సంజయ్ వారి స్వార్థ రాజకీయాలకు దేవుడి పేరు వాడుకుంటున్నారని దేవున్ని రాజకీయాల్లోకి లాగడం పట్ల కొండగట్టు అంజన్న ఆగ్రహించడం వల్లనే తేనె తీగల దాడి జరిగిందని బిజెపి నేతలు భగవంతుని ఆగ్రహానికి లోనయ్యారని దుయ్యబట్టారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పుట్టకముందు నుండే ప్రజలు దేవుళ్లను మొక్కుతున్నారని, ప్రజల విరాళాలతో నిర్మించిన



అయోధ్య రామాలయం పై రాజకీయాలు చేసినందుకే అయోధ్యలో మోదీని ప్రజలు ఓడించారని గుర్తు చేశారు.యువతను డ్రగ్స్ కు బానిసలుగా చేసిన బిఆర్ఎస్..బిఆర్ఎస్ పాలనలో కోట్ల రూపాయల డ్రగ్స్ దందా నడిపిన కేటీఆర్ అలాగే రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో డ్రగ్స్ మహమ్మారి విజృంభించిందని వారి పాలనలో యువతను డ్రగ్స్ కు బానిసలుగా చేసి ఉపాధి విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఉండేందుకు కేటీఆర్ వేలకోట్ల డ్రగ్స్ మాఫియాను రాష్ట్రంలో నడిపించారని తీవ్రంగా మండిపడ్డారు, రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విజృంభించిందని దేశ విదేశాలతో రహస్యంగా డ్రగ్స్ దందా నడిపిన కేటీఆర్ వేలకోట్ల రూపాయలు సంపాదించారు.రాష్ట్రంలోని యువతకు, సినీ పరిశ్రమకు కేటీఆర్ డ్రగ్స్ అలవాటు చేస్తే.. కరీంనగర్ యువతకు ఇక్కడి మాజీ మంత్రి డ్రగ్స్ అలవాటు చేశారని విమర్శించారు. అసలు రాష్ట్రంలోకి డ్రగ్స్‌ను తీసుకువచ్చిందే కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వమని ధ్వజమెత్తారు.కవితకు మరోసారి సిబిఐ నోటీసుల వెనుక కేటీఆర్, హరీష్ రావు కుట్రలు సొంత చెల్లెలు కవిత ఆస్తిలో వాటా అడిగినందుకే కేటీఆర్ ఆమెను ఇంటి నుంచి బయటకు పంపారని సంచలన ఆరోపణలు చేశారు.కవితను లిక్కర్ కేసులో ఇరికించింది కేటీఆర్, హరీష్ రావులేనని.. ఇప్పుడు మళ్లీ ఆమెకు సీబీఐ నోటీసులు రావడానికి కేటీఆరే కారణమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు కుటుంబ సభ్యుల మధ్య గొడవల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు, సొంత కూతురునే కాపాడుకోలేని కెసిఆర్ రాష్ట్ర ప్రజలను ఏమి కాపాడుతారని ధ్వజమెత్తారు.మూసి పునరుజ్జీవనంపై ప్రతిపక్షాల మూర్ఖపు ఆరోపణలు మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి మరోచోట మెరుగైన స్థలం, వసతులు కల్పిస్తోందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ మూర్ఖపు ఆరోపణలు చేస్తున్నారని, గత పదేళ్లలో ఆ ప్రజల కోసం మీరు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో నాయకులు సముద్రాల అజయ్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలను ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమర్థిస్తున్నారా...?

**- వేద పండితుల ఆశీర్వచన మంత్రాలకు ,బూతులకు తేడా తెల్వదా కవ్వంపల్లి...?**

**- అసలైన దళిత వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ దళితులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి...**

**- కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే నైజం కాంగ్రెస్కే ఉంది..**

**- ఓ మతాన్ని ఎత్తుకోవడం.. ఓ మతాన్ని కించపరచడం కాంగ్రెస్ అలవాటయింది.**

**- బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్..**

**కరీంనగర్,మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియమితులైన సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం ఇస్తే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే సామేల్ ను సమర్థించడానికి కవ్వంపల్లి సత్యనారాయణ కి సిగ్గుండాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం కరీంనగర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిడి వేణు ప్రసాద్ వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం ఇస్తే ఎమ్మెల్యే సామెల్ నోటి దూలతో అనవసర వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బిజెపి , కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శామ్యూల్ వ్యాఖ్యలను ఖండించాల్సిన కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన వ్యాఖ్యలను సమర్థిస్తూ వెనుకేసుకోవచ్చే ప్రయత్నం చేస్తున్నారని



ఆయన ఫైర్ అయ్యారు. బ్రాహ్మణ పార్టీ బిజెపి అని, దళిత వ్యతిరేక పార్టీ బిజెపి అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిచ్చి కూతలు కూస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దళితుల పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ చేసిన రాజకీయం దేశం మొత్తానికి తెలుసన్నారు. అంబేద్కర్ ను గౌరవించిన చరిత్ర, దళితున్ని రాష్ట్రపతి చేసిన చరిత్ర కేవలం బిజెపికే ఉందన్నారు. బిజెపి అన్ని కులాలకు, మతాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంతోనే దేశాన్ని ఏలుతుందని, ఆ దిశలోనే మోడీ ప్రభుత్వం విజయవంతంగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. విభజించి, పాలించడం, కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టడం తోనే కాంగ్రెస్ దేశంలో కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిన, ఇంకా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. నిన్నటి రోజునసనాతన ధర్మం, వేద బ్రాహ్మణులను ఎమ్మెల్యే సామెల్ కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తే కనీసం క్షమాపణ చెప్పే పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ నేతలు లేరని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి మళ్లీ అనేక రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఓవర్గం మెప్పుకోసం స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పేరు రేవంత్ ఉద్దీన్ అని పిలిచిన నష్టం లేదని చెప్పుకునే దౌర్భాగ్యస్థితికి కాంగ్రెస్ వచ్చిందని ,ఓవర్గం ఓట్ల కోసం, మెప్పు కోసం కాంగ్రెస్ పాకులాడుతుందని ఘాటుగా విమర్శించారు. హిందూ సనాతన ధర్మాన్ని, వేద పండితులను కించపరిచే హక్కు అసలు కాంగ్రెస్కు ఎవరిచ్చారు..?ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా..? లేక వ్యతిరేకిస్తున్నారా అనే విషయంపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ కార్పొరేటర్స్ సోమిడి వేణు ప్రసాద్, పొన్నం మండన్నా, మాసం గణేష్, మ్యాకల వెంకటేష్, జాడి బాలరెడ్డి, పాల్గొన్నారు

---

# మత సామరస్యానికి, లౌకిక వాదానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.

**ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా.**

**రంజాన్ దావత్ ఏ ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా,మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వం మతసామరస్యానికి, లౌకిక వాదానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి మైనారిటీ సోదరులందరికీ ఈద్ కా తోఫా కానుకలను అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలతో సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి నుండి మత సామరస్యానికి, లౌకిక వాదానికి కట్టుబడి ఉందని, అన్ని కులాలను, మతాలను సమానంగా గౌరవిస్తూ, రాజ్యాంగం కల్పించిన లౌకిక స్ఫూర్తిని కాపాడుతుందనీ పేర్కొన్నారు. పాలకులు అనేవారు ప్రజలందరినీ సమానంగా చూడాలని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలే తప్ప విద్వేషాలు రెచ్చగొట్టకూడదని హితవు పలికారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలకు, మైనార్టీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.





అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, సంబంధిత అధికారులు, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్**





**హైదరాబాద్, మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున అందజేసే రంజాన్ తోఫాలను జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లోని మస్తాన్ సాబ్ మజీద్ లో ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో ప్రతి ముస్లిం కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

---

# మట్టా దంపతుల కుమార్తె నీలోత్పలా పుట్టినరోజు వేడుకలు ఘనంగా

**● నీలోత్పలా (లవ్లీ) జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు**

**● సత్తుపల్లిలో మట్టా నివాసంలో నీలోత్పలా పుట్టినరోజు వేడుకలు**



**సత్తుపల్లి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల కుమార్తె నీలోత్పలా (లవ్లీ) పుట్టినరోజు వేడుకలు



ఆదివారం సత్తుపల్లిలోని మట్టా నివాసంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా మట్టా దంపతులు కుమార్తె నీలోత్పలాకు ఆశీర్వాదాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నీలోత్పలాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆమె భవిష్యత్తు ఉజ్వలముగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మట్టా దంపతులను పలువురు అభినందించారు.వేడుకలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే మట్టా కుటుంబానికి ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం ఆనందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టా కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నీలోత్పలాకు శుభాకాంక్షలు తెలిపారు.

---

# బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం



**- కాన్షిరాంకు భారతరత్న అవార్డు ఇవ్వాలి**

**- బహుజన్ సమాజ్ పార్టీ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం అని, కాన్షిరాం కు భారతరత్న అవార్డు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఖమ్మం



నగరంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం కోర్ట్, మమత హాస్పిటల్ రోడ్ మీదుగా అంబేద్కర్ భవన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ భవన్ నందు మాన్యశ్రీ కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... భారతదేశంలో బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు రాజ్యాధికారాన్ని రుచి చూపించి, మనువాద రాజకీయ పార్టీల వెన్నులో వణుకు పుట్టించినటువంటి గొప్ప రాజ్యనీతి కలిగిన పోరాటయోధుడు కాన్షిరాం అని కొనియాడారు. ఈ దేశంలో బహుజనుల సమస్యలు పరిష్కరించబడాలంటే బహేన్ కుమారి మాయావతికి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి మాయావతిని ఈ దేశ ప్రధాని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బుర్ర ఉపేంద్ర సాహూ, ఎం.పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, ప్రముఖ బహుజనవాది డాక్టర్ కేవీ కృష్ణారావు, నాయకులు మట్టే నాగేశ్వరరావు, పి రాజశేఖర్, దారెల్లి రమేష్, బి.ఉపేందర్, కారుమంచి నాగరాజు, నల్లగట్టు సతీష్, ఆధురి కోటయ్య, రమేష్ యాదవ్, రామకృష్ణ యాదవ్, పూలే, వీరభద్రం, నవీన్, సత్యనారాయణ, యర్రయ్య యాదవ్, బచ్చలకూరి బాలరాజు, శంకర్, దాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక
సోమవారం 16 మార్చి 2026

# తుడుందెబ్బ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేస్తాం

**● ఎస్టీ జాబితా నుండి లంబాడీల తొలగింపు వరకు పోరాటం ఆగదు**




**ఏటూరు నాగారం,మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటిడిఎ భవన్‌లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా కమిటీ సమావేశం మరియు ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొప్పుల రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు, రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు పులిశ బాలకృష్ణ, ఏఎస్‌యూ నాయకులు కోర్నిబెల్లి గణేష్ తదితరులు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసీల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో రాష్ట్రం నుంచి జిల్లా, మండల, గ్రామ స్థాయిల వరకు తుడుందెబ్బ ఉద్యమాన్ని విస్తరింప చేస్తామని తెలిపారు. ప్రధాన రాజకీయ పార్టీలు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే విషయంలో ఆదివాసీలకు మద్దతు ఇవ్వడం లేదని, అందువల్ల తమ సమస్యలను ఆదివాసీలు తామే పరిష్కరించుకునేలా కొమరం భీం, బిర్సా ముండా తరహాలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని, అవకాశాలు లేక ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే ఆదివాసి యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు అందరూ హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో ములుగు జిల్లా తుడుందెబ్బ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి కరాటే అత్యంత అవసరం

**రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగేందర్**

**ఘనంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి షోటోకాన్ 2026 కరాటే ఛాంపియన్షిప్ పోటీలు**

**వినోద్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ**









**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేటి సమాజంలో ఆత్మరక్షణతో పాటు శారీరక-మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కరాటే వంటి యుద్ధకళలు ఎంతో అవసరమని రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగేందర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎంబి గార్డెన్‌లో ఆదివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి షోటోకాన్ 2026 కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ, నేటి తరానికి చెందిన విద్యార్థులు, యువకులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి ఆత్మరక్షణ కళలను అభ్యసించడం అత్యంత అవసరమని అన్నారు. కరాటే సాధన శరీరానికి దృఢత్వం, మనసుకు ధైర్యం కలిగించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కరాటేను ప్రవేశపెట్టి విద్యార్థులకు శిక్షణ అందిస్తే, వారు ఆరోగ్యంగా ఎదగడమే కాకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పొందుతారని ఆయన సూచించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలను వినోద్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్, బ్లాక్ బెల్ట్ 6వ డాన్ చింతమల్ల వినోద్ మాస్టర్ సమర్థంగా నిర్వహించగా, చీఫ్ రిఫరీ, జడ్జిగా బ్లాక్ బెల్ట్ 5వ డాన్ గోపతి సైదులు మాస్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. పోటీల్లో పాల్గొన్న సుమారు 600 మంది క్రీడాకారులు తమ ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు. కటా, వెపన్స్, కుమితే పోటీలలో వైట్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు భోజన సదుపాయం కల్పించారు. గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కరాటే కేవలం క్రీడ మాత్రమే కాకుండా యువతకు ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అందించే జీవన విధానమని ఈ పోటీలు మరోసారి స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కరాటే జిల్లా అధ్యక్షుడు జి. రాము మాస్టర్, కార్యదర్శి గఫూర్ మాస్టర్, ఖాసిం మాస్టర్, హరీష్ మాస్టర్, వీరన్న మాస్టర్, మోతుకూరి వెంకటేశ్వర్లు మాస్టర్, షఫీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇన్స్ట్రక్టర్స్ మహబూబ్, రామకృష్ణ, సురేష్, యాకూబ్, పాషా, ప్రణీత్, లోహిత, ఆజాద్ తదితర క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా వీక్షించారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**● జామా మసీదు వద్ద పండుగ బట్టల పంపిణీ**




**ఏటూరు నాగారం,మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏటూరునాగారం మండలంలో ముస్లిం సోదర సోదరీమణులకు పండుగ బట్టలు పంపిణీ చేశారు. మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో మండల ఇన్‌చార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏటూరునాగారం జామా మసీదు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులకు సంప్రదాయబద్ధమైన కుర్తా-పైజామా, చీరలు మరియు డ్రస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎండీ వలియాబీ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మసీదు అధ్యక్షులు ఎండీ అజ్జు భాయ్, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, అలాగే ఎండీ రియాజ్, ఎండీ సిరాజ్, ఎండీ గౌస్, ఎండీ సలీమ్, ఎండీ ముజమీల్, రజాక్, అన్వర్, వజీద్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

**ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**

**నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తున్న 'లైఫ్ లైన్ ఫౌండేషన్' కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ప్రముఖ పిల్లల వైద్యులు, అభయ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.టీ రోడ్డులో ఉన్న అంజుమ్ క్లినిక్ ఆవరణలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తన చేతుల మీదుగా పలువురు నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేదలకు అవసరమైన ఆహార పదార్థాలతో కూడిన కిట్లను అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు. లైఫ్ లైన్ ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి ఇటువంటి సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న సంస్థ వ్యవస్థాపకులు, వారి సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా సంస్థల పాత్ర ఎంతో కీలకమని, ఫౌండేషన్ చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు, వారి మిత్రబృందం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం సామాజిక సేవకు ప్రతీకగా నిలిచింది. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియా, వారి మిత్రబృందం సభ్యులు షేక్ ఇమ్రాన్, డాక్టర్ మొహమ్మద్ అల్తాఫ్, షేక్ మన్సూర్ అలీ, యండి రహీం, మీరాజోదన్, యండి ఆసిఫ్, మహమ్మద్ ఖదీర్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు స్థానికులు, సేవాభావంతో ముందుకు వచ్చిన యువకులు, లబ్ధిదారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జింకయ్య మృతి కౌన్సిలర్ సుధారాణి సంతాపం



**కల్లూరు, మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** కల్లూరు మున్సిపాలిటీలో ఖాన్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన మారబోయిన జింకయ్య ఆదివారం తెల్లవారుజామున సుమారు 4.30 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జింకయ్య మృతి వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. మరణవార్త తెలుసుకున్న కల్లూరు మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి జింకయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతికదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జింకయ్య మృతి తనను ఎంతో కలచివేసిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, ఆ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. గ్రామంలో అందరితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా జింకయ్య గుర్తింపు పొందారన్నారు. గ్రామస్థులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై జింకయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

# యువతలోని పోరాట స్ఫూర్తికి 'రగ్బీ' అద్భుతమైన క్రీడ

**- గ్రామీణ స్థాయి నుంచి 'రగ్బీ క్రీడ' అభివృద్ధికి పటిష్ట చర్యలు**

**- ఖమ్మం రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సామినేని తిరుపయ్య, ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం. శారద**






**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యువతలోని పోరాట స్ఫూర్తికి 'రగ్బీ' అద్భుతమైన క్రీడ అని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ క్రీడను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఖమ్మం రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సామినేని తిరుపయ్య, ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం. శారద తెలిపారు. ఖమ్మం నగరంలోని రగ్బీ గేమ్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో బుధవారం 2026 సంవత్సరానికి సంబంధించిన వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రగ్బీ క్రీడ యువతలో శారీరక దృఢత్వం, జట్టు భావన, క్రమశిక్షణ, పోరాట స్ఫూర్తిని పెంపొందించే అద్భుతమైన క్రీడ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో రగ్బీ క్రీడను మరింత అభివృద్ధి పరచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (రోడ్డు మ్యాప్) సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు నగర ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన రగ్బీ క్రీడను గ్రామీణ ప్రాంతాల వరకూ విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసం మండల, జిల్లా స్థాయిల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలోనే రగ్బీపై ఆసక్తి పెంచేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్ స్కూల్ పోటీలు, జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ అందించనున్నట్లు పేర్కొన్నారు. రగ్బీ క్రీడ ద్వారా యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడా రంగంలో ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. ఖమ్మం జిల్లాను రగ్బీ క్రీడలో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రఘు నాయక్, సభ్యులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సీరాం 92వ జయంతి వేడుకలు



**చిట్యాల, మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం గారి 92వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం అందించుటకు అహర్నిశలు కృషి చేసి తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలి మాన్యవర్ కాన్సీరామ్ గారని అన్నారు. రాజకీయ వేత్త సామాజిక సంస్కర్త సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకకు నెట్టి వేయబడిన అణిచివేయబడిన అన్ని కులాలను సంఘటితం చేసిన గొప్ప సంఘసంస్కర్త దిశాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ అంబేద్కర్ సంఘం నాయకులు గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ పుల్ల రాయ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**● రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్.**



**చిట్యాల మార్చి 15( పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి మండలంలో మొక్కజొన్న పంట కోతలు ప్రారంభవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు ప్రస్తుతం పంట కోతలు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారాలు రైతుల వద్ద మొక్కజొన్నను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రైతుల నుండి నేరుగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రజనీకాంత్ డిమాండ్ చేశారు

# ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### పదోతరగతి విద్యార్థులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు



**అమరావతి మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమవుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని మంత్రి సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు.

# ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి: జేవీవీ హరిప్రసాద్ యాదవ్




**ఉరవకొండ మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** గుంతకల్ పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న వివేకానంద పార్క్‌లో ఆదివారం 7వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పోటీల్లో దాదాపు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఏ ఎస్ గోజు రియు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో రాయలసీమ ప్రాంతానికి చెందిన విద్యార్థులు, విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.విజేతలకు జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అత్యవసర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్,చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జేవీవీ హరిప్రసాద్ యాదవ్,గుంతకల్ వన్ టౌన్ ఎస్సై కళ్యాణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యంగా అమ్మాయిలు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే ఎంతో ఉపయుక్తమని తెలిపారు. కరాటే నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ,ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరక,మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి అమ్మాయికి కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం కరాటే పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, కరాటే అకాడమీ ఆల్ ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ ఎం.అల్తాఫ్ పాషా,ఇన్స్ట్రక్టర్ ఎస్.ఫైరోజ్,గుంతకల్ అకాడమీ ఇంచార్జ్ దినేష్,గుంతకల్ రైల్వే స్పోర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు మైనారిటీ సంక్షేమ శాఖ న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్.



**అన్నమయ్య జిల్లా మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయచోటి పట్టణంలో ఆదివారం రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రివర్యులు మైనారిటీ శాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఫరూక్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరభావం,సామరస్యాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మైనారిటీ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,ముస్లిం మత పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం స్నేహభావాన్ని మరింత బలపరిచిందన్నారు.ం

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):-** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలిసిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.గమనిక అర్జీదారులు విధిగా ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# మానసిక ప్రశాంతతతో అత్యుత్తమ ఫలితాలు సాధించండి

### బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు మంత్రి సవిత పిలుపు




**అమరావతి మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):-** నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని, మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కాబోయే పదో పరీక్షలకు 13,604 మంది బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వారిలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు 8,068 మంది, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 5,536 మంది ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మెటీరియళ్లు అందజేశామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ, ఉపాధ్యాయుల దిశానిర్దేశంలో అత్యుత్తమ మార్కుల సాధించాలన్నారు. పరీక్షలకు మానసిక ప్రశాంతతతో హాజరుకావాలని, ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని విద్యార్థులకు మంత్రి సూచించారు. టెన్త్ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్లతో ముందుగానే చేరుకోవాలన్నారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో మౌలిక సదుపాయలు, పౌష్టికాహారంతో కూడిన మెనూ అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. గతేడాది ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది కూడా ఎంజేపీ విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్ల విద్యార్థులు కూడా టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఉత్తీర్ణతా శాతం సాధించి, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి ఆకాంక్షించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వెంటే ఉండాలని, పరీక్షలు అవ్వగానే వారిని తిరిగి హాస్టళ్లకు, ఎంజేపీ స్కూళ్లకు క్షేమంగా తీసుకురావాలని మంత్రి సవిత ఆదేశించారు.

# నిద్రలోనే శాశ్వత లోకాలకు.. యమపాశంగా మారిన సుచిత్ర వాహనం..



మోటార్ బైక్ నుంచి వచ్చిన విషయం పిల్లి తాత మనవడు మనవరాలు తిరిగిరాని లోకాలకు..



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 15 (పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి) :** అన్నమయ్య జిల్లాలో విషాదం చోటు చేసుకుంది ఇంటిలో నిద్రిస్తూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన ఘటన అన్నమయ్య జిల్లా పొంగునూరు పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని త్యాగరాజ వీధిలో కాపురం ముందు మురళి తన ద్విచక్ర వాహనాన్ని రీబోర్ చేయించి ఇంటికి తీసుకువచ్చాడు. ద్విచక్ర వాహనం రీపూర్ చేయడంతో వాహనాన్ని స్టార్టింగ్ లో ఉంచాలని మెకానిక్ సూచించాడు. ఈ నేపథ్యంలో రాత్రి సమయంలో బండిని బయట స్టార్టింగ్ లో ఉంచితే దొంగలు ఎత్తుకెళ్తారేమో అన్న అనుమానంతో ఇంటిలోనే స్టార్టింగ్ లో పెట్టి తన తండ్రికి తలుపులు గడియ వేసుకోవాలని సూచించి మురళి తన భార్యతో కలిసి మిద్దె పైకి వెళ్లి నిద్రిస్తారు. ఉదయం మురళి ఇంటి తలుపులు తడుతున్న ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి తలుపులను పగలగొట్టి చూడగా తండ్రితో పాటు పిల్లలు విగత జీవులుగా పడి ఉండడాన్ని చూసి భార్యాభర్తలు బోరున విలపించారు. రాత్రంతా ద్విచక్ర వాహనం స్టార్టింగ్ లో ఉండడంతో వాహనం నుండి కార్బన్ మోనాక్సైడ్ వెలువడి ఇంటిలో నిద్రిస్తున్న నలుగురు నిద్రలోనే మృతి చెందారని పుంగనూరు అర్బన్ సీఐ సుబ్బరాయుడు తెలిపారు. ఈ ఘటనలో కవల పిల్లలైన 8 సంవత్సరాల చందన, చరిత , 15 సంవత్సరాల కార్తిక్ , 70 సంవత్సరాల రామచంద్రయ్య మృతి చెందారని పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను శివపంచామని నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు..వేముల మండలంలో సర్వం సిద్ధం

### మొత్తం 304 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు

### రెండు పరీక్షా కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు

### ఎంఈఓ-2 సి.ఎం రఫీక్ జాన్ వెల్లడి



**వేముల మార్చి15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమవుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వేముల మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-2) సి.ఎం రఫీక్ జాన్ తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.వేముల మండల వ్యాప్తంగా ఈసారి మొత్తం 304 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ విద్యార్థుల కోసం మండల పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వాటిలో ఒకటి వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మరొకటి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో ఏర్పాటు చేసినట్లు వివరించారు.వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా,అందులో 156 మంది రెగ్యులర్ విద్యార్థులు,ఒకరు సప్లమెంటరీ విద్యార్థి ఉన్నారని తెలిపారు.అలాగే కేజీబీవీ పరీక్షా కేంద్రంలో 147 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,విద్యుత్,కూర్చునే సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు.అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షలకు కనీసం అర్ధగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.మండలంలోని ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ వారికి “ఆల్ ది బెస్ట్” తెలిపారు.అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పి,పరీక్షల సమయంలో అనవసర ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

# ఘనంగా తుప్పతి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశం

### - తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నాయకుల అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం పెద్దమనగల గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు, తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరై తుప్పతి శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు. ఆ రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వీరభద్రం, జిల్లా అధ్యక్షులు మరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరావు, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వింజమూరి విశ్వ ప్రకాష్, జిల్లా గౌరవ అధ్యక్షులు శీల బాలకృష్ణారెడ్డి తదితరులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కొనిజర్ల మండలం కార్యవర్గ సభ్యులు ధర్నాల లోకేష్‌తో పాటు సంఘానికి చెందిన పలువురు సభ్యులు, గ్రామస్తులు హాజరై తుప్పతి శ్రీనివాసరావు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఫోటోను తుప్పతి శ్రీనివాసరావు కుటుంబానికి బహుమతిగా అందజేశారు.



సినీ రంగుల ప్రపంచంలో హీరోయిన్లు ఎదుర్కొనే కష్టాల గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ మొదట్లో అవకాశాల ప్రయత్నంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదురవుతుంటాయి. అలాగే ఎంతో శ్రమించినా.. వరుస సినిమాలతో అలరించినప్పటికీ ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం రాదు. అలాగే కెరీర్ మొదట్లో చేసిన పాత్రలు తమ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.అయితే తన కెరీర్ మొదట్లో ఓ హీరోతో లిప్ లాక్ సీన్స్ చేయడంతో తన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తానూబోయే ప్రాజెక్టులలో అలాంటి సీన్స్ చేయకూడదని తన పేరెంట్స్ కండీషన్ పెట్టారని.. తాను అందుకెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ. లిప్ లాక్ సీన్స్, రొమాంటిక్ సన్నివేశాలలో నటించనని చెప్పడంతో ఎన్నో అవకాశాలు కోల్పోయానని అన్నారు. చాలా ఆఫర్స్ కోల్పోవడంతో.. చివరకు తన తల్లిదండ్రులను ఒప్పించానని.. ఆ తర్వాత సినిమాల్లో లిప్ లాక్, రొమాంటిక్ సీన్స్ చేశానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మృణాల్ ఠాకూర్. హిందీలో కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఆమె..ఆ తర్వాత హిందీలో కథానాయికగా మారింది. లవ్ సోనియా సినిమాతో నటిగా మారిన ఆమె.. తర్వాత ధమాకా, జెర్సీ వంటి కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాల్లో నటిస్తుంది.

## కొంపముంచిన లిప్ లాక్ సీన్స్.. దెబ్బకు స్టార్ హీరోయిన్ ఆశలు గల్లంతు.

**మృణాల్ ఠాకూర్**




## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న దీవానా టీజర్.. చిన్న సినిమాకు ఊహించని రెస్పాన్స్..

తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది.ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.




## అల్లు సినిమాస్ లోపల ఎలా ఉందో చూశారా..?

ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను ‘అల్లు సినిమాస్’ హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా థియేటర్ వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా–లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్‌మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా ‘అల్లు సినిమాస్’ రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ ‘అల్లు సినిమాస్’ అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. ‘అల్లు సినిమాస్’ ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు. అల్లు సినిమాస్ ప్రారంభోత్సవ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ .. ‘రెండేళ్లు కష్టపడి ‘అల్లు సినిమాస్’ను నిర్మించాం. ‘అల్లు సినిమాస్’ను నిర్మించడానికి మూడు కారణాలున్నాయి. యూవీ వంశీ సూళ్లూరుపేటలో లగ్జరీ థియేటర్‌ను కట్టారు. ఆ థియేటర్లో సినిమాని చూడటానికి పక్క ఊర్ల నుంచి కూడా జనాలు వస్తున్నారు. అది చూసి నాకు కూడా ఓ లగ్జరీ థియేటర్ కట్టాలని అనిపించింది. మిషన్ ఇంపాజిబుల్ 6 కోసం ఓ పెద్ద పారిశ్రామికవేత్త ఐమ్యాక్స్ లార్జ్ స్క్రీన్‌లో టికెట్లు కావాలని, పిల్లలు గోల చేస్తున్నారని, కచ్చితంగా టికెట్లు కావాలని అడిగారు. ఆ టికెట్లు నేను ఆయనకు ఇవ్వడంతో చాలా సంతోషించారు. అంటే పిల్లలు కేవలం సినిమాని చూడకుండా, దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలని అనుకుంటున్నారు. ఆ ఎక్స్‌పీరియెన్స్ కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. అప్పుడు నాకు కొన్ని ఐడియాలు వచ్చాయి. లార్జ్ ఫార్మాట్, కొత్త ఎక్స్‌పీరియెన్స్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు. అలా మా ‘అల్లు సినిమాస్’ మొదలైంది. సింగిల్ స్క్రీన్లలో వస్తున్న ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు జనాలకు సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా మల్టీ ప్లెక్స్‌లకు వస్తున్నారు. సినిమా కంటే.. సినిమాని ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు జనాలు ఎక్కువగా టే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని ‘అల్లు సినిమాస్’ను నిర్మించాం. డాల్బీలో సినిమా చాలా కొత్తగా కనిపిస్తుంది, వినిపిస్తుంది. డాల్బీలోకి మారిన సినిమా విజువల్ పరంగా, సౌండ్ పరంగా అద్భుతంగా ఉంటుంది. 2024లో మేం డాల్బీని సంప్రాదించాం. డాల్బీ సినిమాస్ ఇండియా ప్రతినిథి రాజ్ మాకు ఎంతో సహకరించారు. అమెరికా, జర్మనీ, ఇండియన్ టీం ఇలా అందరం కలిసి ఓ డెబ్బై సార్లు జూమ్ కాల్స్‌లో కలిసి ఉంటాం. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్ లెట్లను బయటకు కనిపించకుండా అమర్చారు. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. ‘అల్లు సినిమాస్’ ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి మీడియానే జనాల్లోకి తీసుకెళ్లాల’ని అన్నారు.

## చేసింది నాలుగు సినిమాలు అన్నీ అట్టర్ ఫ్లాప్



నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. అయితే కొందరు ఒక్క సినిమాతోనే సెన్సేషన్ కాగా.. మరికొందరు మాత్రం అనుహ్యంగా కనిపించకుండా పోయారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. తర్వాత పత్తా లేకుండా పోయింది.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది.ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి. ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి.

## వీకెండ్ స్పెషల్.. ఓటీటీల్లోకి వచ్చేసిన కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లివే



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల థియేటర్లు ప్రేక్షకులు లేక బోసిపోతున్నాయి. పెద్ద సినిమాలు రిలీజ్ కాకపోవడం, చిన్న సినిమాలు వచ్చినా ఆకట్టుకోకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. అయితే వచ్చే వారం విడుదలవుతోన్న పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ పైనే భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో ఈ శుక్ర వారం (మార్చి13) థియేటర్లలో ఎలాంటి సినిమాలు రిలీజవ్వలేదు. అయితే ఓటీటీలో మాత్రం ఆకట్టుకునే సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చేశాయి. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విశ్వక్ సేన్ ఫంకీ, సంతోష్ శోభన్ కపుల్ ఫ్రెండ్లీ సినిమాలు ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తున్నాయి. అలాగే వివిధ భాషలకు చెందిన డబ్బింగ్ సినిమాలు, సిరీస్ లు కూడా ఓటీటీలో అలరిస్తున్నాయి. మరి ఈ వీకెండ్ లో ఏయే ఓటీటీలో ఏయే సినిమా, వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుందో తెలుసుకుందాం రండి.

## నువ్వుంటే నా జతగా సీరియల్ ఆగిపోవడానికి కారణం ఆమెనే.



సాధారణంగా బుల్లితెరపై తెలుగు అమ్మాయిలు, అబ్బాయిలు హీరోహీరోయిన్లుగా కనిపించడం చాలా అరుదు. ఇప్పుడు తమిళం, కన్నడ సెలబ్రెటీలు మాత్రమే తెలుగులో అత్యధికంగా సీరియల్స్ చేస్తున్నారు. అలాంటి వారి పోటీని తట్టుకుని తనకంటూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అర్జున్ కళ్యాణ్. చాలా సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నాడు. ఇటీవల నువ్వుంటే నా జతగా సీరియల్ ద్వారా మరోసారి ప్రేక్షకులను అలరించారు. అయితే మంచి టీఆర్పీ రేటింగ్ ఉన్న సమయంలోనే ఈ సీరియల్ ను ఆపేశారు మేకర్స్. ఇందుకు గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు అర్జున్ కళ్యాణ్. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం, ముఖ్యంగా నువ్వుంటే నా జతగా సీరియల్ లోకి ప్రవేశించడానికి గల కారణాలు, దాని అనుభవాలు, సీరియల్ అకస్మాత్తుగా ముగియడానికి దారితీసిన పరిస్థితుల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తాను మొదట సినిమాలపైనే పూర్తి దృష్టి సారించానని, ఆ క్రమంలో ఆరు, ఏడు టాప్ సీరియల్ ఆఫర్లను తిరస్కరించానని తెలిపారు. తన సినిమా కుషి సరైన రీతిలో విడుదల కాకపోవడం, ప్రమోషన్లు చేసినా ఆదరణ దక్కకపోవడంతో నిరాశ చెందానని చెప్పారు.